లోక్‌సభ ఎన్నికల్లో సమష్టిగా పనిచేయండి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ, జనవరి 9: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి, ఎంపీ రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతిఒక్కరూ ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ తరపున ప్రచారం నిర్వహించాలని సూచించారు. మేయర్ మహేందర్‌గౌడ్, రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు నిర్మిస్తాం..

శంషాబాద్ రూరల్, జనవరి 9: జాతీయ రహదారిలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలను నిర్మిస్తామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరంఘర్ నుంచి శంషాబాద్ వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా బ్రిడ్జిల నిర్మాణంతో పాటు అవసరమైన చోట ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి గత ప్రభుత్వంలోనే ప్రతిపాదనలు చేశామని వివరించారు. శంషాబాద్‌లోని సిద్ధాంతి, సాతంరాయిల వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం త్వరలో నిధులు మంజూరవుతాయని తెలిపారు. రెండు చోట్ల నిర్మాణం కోసం రూ.7 కోట్లతో ప్రతిపాదన చేశామన్నారు. దీంతో పాటు గగన్‌పహాడ్ వద్ద అండర్ పాస్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.



మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నివాసంలో ఆయనను కలిసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ రంజిత్‌రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 9 :వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. మంగళవారం ఎంపీ రంజిత్‌రెడ్డి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నివాసంలో ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారు సమావేశమై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయిందన్నారు. అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ప్రజలు గ్రహించారన్నారు. తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకొని బీఆర్ఎస్ తన బలాన్ని నిరూపించుకోవడం ఖాయమన్నారు. అర్హులందరికీ బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించిందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

జూబ్లీహిల్స్,జనవరి9: పారిశుధ్యం పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శభరీశ్ సూచించారు. నూతనంగా నియమితులైన జడ్సీ మంగళవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్‌తో పాటు వివిధ విభాగాల అధికారులతో కలిసి పారిశుధ్య పనులను పరిశీలించారు. 19వ సర్కిల్లో జీవీపీ పాయింట్ల నిర్వహణ, శానిటేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఈఈ యూ.రాజ్‌కుమార్, ఏఎంఓ హెచ్ డాక్టర్ కె.ఎస్ రవి, రాంకీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా పునీత్ కుమార్

ఖైరతాబాద్,జనవరి 9: కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా ఖైరతాబాద్‌కు చెందిన ఎస్.పునీత్ కుమార్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీలో 2004 నుంచి విద్యార్థి విభాగం, యువజన కాంగ్రెస్, సిటీ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీలో పనిచేశారు. ఎస్సీ సెల్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ

గండిపేట మండల పీఆర్‌టీయూటీఎస్ నూతన క్యాలెండర్‌ను మండల విద్యాధికారి రాంరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్,హఫ్‌పౌండేషన్ సంస్థ కొండ విజయ్‌కుమార్,మల్లేశ్,కిరణ్,నర్సింహులు,యాదయ్య, రవిబాబు,రాములు, నర్సింహులు ,సంజీవ, ఇమ్రాన్,అలీ పాల్గొన్నారు. *–బండ్లగూడ/మణికొండ ,జనవరి 9*

నార్సింగి మున్సిపల్ బీఆర్ఎస్ కార్యాలయంలో వివిధ మతాలకు సంబంధించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. *– మణికొండ ,జనవరి 9*

యువత క్రీడా రంగంలో రాణించాలి..

హిమాయత్‌నగర్,జనవరి9: యువత క్రీడల్లో రాణించాలని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ రొయ్యూరు సురేశ్,ప్రధాన కార్యదర్శి లయన్ వి.వసంత మాధురి తెలిపారు.మంగళవారం హైదర్‌గూడలో వారు మాట్లాడుతూ ఇటీవల గుల్మార్గ్,కాశ్మీర్‌లో జరిగిన 3వ నేషనల్ కర్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలోల రాష్ట్రం నుంచి పాల్గొన్న బీఏం.పవన్‌కుమార్, నాట అక్షయ బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా, ఎం.నరసింహరెడ్డి,జి.కృష్ణ మూర్తి,ఏ.రాకేశ్,ఎం.లక్ష్మీచైతన్య కాంస్య పతకాలను సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు డాక్టర్ రష్మీ,మహ్మద్ అర్షద్ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్లు లేక ప్రయాణికుల ఇక్కట్లు

అత్తాపూర్, జనవరి 9: అత్తాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ బస్‌షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్తాపూర్ నుంచి రాజేంద్రనగర్ వైపు వెళ్లేందుకు ప్రతి రోజూ విద్యార్థులు, ఉద్యోగులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తుంటారు. అత్తాపూర్, హైదర్‌గూడ ప్రాంతాల్లో బస్‌షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు ప్రధాన రోడ్లపై బస్సుల కోసం వేచి ఉంటున్నారు. ఈ క్రమంలో అనేక ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయంపై ప్రయాణికులు ఆర్టీసీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు హైదర్‌గూడ పిల్లర్ నంబర్ 143, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లో బస్‌షెల్టర్లను ఏర్పాటు చేయాలని ప్రయాణికుల కోరుతున్నారు.

వర్సిటీ భూములను కాపాడాలి

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి9: కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యాన కళాశాల ఆవరణ, వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలోని భూములను హైకోర్టు నిర్మాణానికి ఇవ్వొద్దని, ఆ జీవో 55 విరమించేవరకు కృషి చేయాలని రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల విద్యార్థి సంఘం నాయకులు నాగులపల్లి సంగారెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. మంగళవారం ఆయన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని కలిసి వినతి పత్రం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి నిర్ణయా లు తీసుకోవడం సరికాదన్నారు. అవసరమైతే సమీపంలోని హెచ్ఎండీ పరిధిలోని 125 ఎకరాలను హైకోర్టుకు కేటాయించాలన్నారు.

దీపాదాస్ మున్షికి వినతి అందజేసున్న విద్యార్థి నాయకులు సంగారెడ్డి తదితరులు

ఫుట్‌పాత్‌పై కూలీ మృతి

హిమాయత్‌నగర్, జనవరి9: ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నారాయణ గూడ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శిరీష కథనం ప్రకారం.. నారాయణగూడ శివాజీనగర్ సమీపంలో ఉండే ఫుట్‌పాత్‌పై ఉంటున్న శ్యామ్(40) దినసరి కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.మంగళవారం నారాయణగూడ ఫ్లై ఓవర్ కింద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటంతో స్థానికులు గమనించి పోలీ సులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అతడు అప్పటికే మృతి చెంది ఉన్నాడు.అతని గురించి వాకబు చేయగా శ్యామ్ కుటుంబం ఇప్పటికే మృతి చెందడంతో అతడు ఫుట్‌పాత్‌పై ఉంటూ బతుకుతున్నట్లు తెలిపారు.శ్యామ్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జయమ్మ

సమస్యల పరిష్కారానికి కృషి:ఎంపీపీ

శంషాబాద్ రూరల్, జనవరి 9: సమస్యల పరిష్కారం కోసమే సమావేశాలు నిర్వహిస్తున్నట్లు శంషాబాద్ ఎంపీపీ జయమ్మ.జడ్పీటీసీ తన్విరాజు అన్నారు. మంగళవారం శంషాబాద్ మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జయమ్మశ్రీనివాస్,జడ్పీటీసీ తన్విరాజు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అర్హులందరికీ చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయం, విద్యుత్,రెవెన్యూ, పంచాయతీరాజ్,తాగునీరు, ఆరోగ్యశాఖ ,ఇంజినీరింగ్, రవాణా వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ నీలంనాయక్,ఎంపీడీవో వసంతలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్లు దవాణాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



రక్తదాతలలో వీసీ రవీందర్ రెడ్డి, తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 9: రక్తదానం మరొకరికి ప్రాణదానమని పీవీ నర్సింహరావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ పశువైద్య కళాశాలలో పీవీ నర్సింహరావు చారిటబుల్ ట్రస్ట్, కళాశాల జాతీయ సేవా పతక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సుధాకిరణ్, విశ్వవిద్యాలయం డీన్ డా. రఘునందన్, డా. చిన్ని ప్రీతమ్, ఉదయ్ కుమార్ ,వెంకటరమణ, విద్య, గోపాల్, డా. జ్యోతి, డా. దస్మాబాయ్ తదితరులు పాల్గొన్నారరు. వర్సిటీ శాస్త్రవేత్తలు ,టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొని 40యూనిట్ల రక్తం సమకూర్చారు.

నేచర్ టోర్నమెంట్‌లో ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ

జూబ్లీహిల్స్,జనవరి9: గోల్ఫ్ క్లబ్ ఫర్ వైల్డ్ లైఫ్ నేచర్ టోర్నమెంట్‌లో యూసుఫ్‌గూడ మహాత్మాగాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనకబరిచారు. గోల్ఫ్ క్లబ్ 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రకృతి రమణీయత.. ప్రకృతిలోని జీవరాసులు తదితర అంశాలపై నిర్వహించిన డిబేట్, ఫొటోగ్రఫీ అంశాల్లో పోటీలు నిర్వహించారు. డిబేట్ విభాగంలో ఎంజీఎం స్కూల్ పదో తరగతికి చెందిన లోహిత, వర్షిణిలు ప్రథమ స్థానం దక్కించుకోగా, ఫొటోగ్రఫీ పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులకు గోల్ఫ్ క్లబ్ ఫర్ వైల్డ్‌లైఫ్ సంస్థ బహుమతులతో పాటు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

సర్టిఫికెట్లతో పాటు బహుమతులు సాధించిన ఎంజీఎం విద్యార్థులు

రేపు మెగా జాబ్ మేళా

అబిడ్స్, జనవరి 9 : పాతనగరంలోని గుల్జార్ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 11న ఓల్డ్ సిటీ మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్‌ఖాన్ ఇంజినీర్ తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మేళా నిర్వహించడం జరుగుతుందని పది నుంచి డిగ్రీ చదివిన వారు అర్హులన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, జనవరి 9: గుర్తు తెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టడంతో మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం బజార్–బొల్లారం రైల్వేస్టేషన్ల మధ్య మంగళవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి (26) పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెం దాడు. సమాచారం అందుకున్న రై ల్వే పోలీసులు ఘటనా స్థలానికి చే రుకొని మృతదేహాన్ని స్వాధీనం చే సుకొని పోస్టుమార్టం నిమిత్తం గాం ధీ మార్చురీకి తరలించారు. మృ తుడి జేబులో దొరికిన గుర్తింపు కా ర్డు ఆధారంగా మృతుడి పేరు ఎం. దినేష్, కిషాన్‌బాగ్, బహదూర్ పురా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

తెలంగాణ విశిష్టతను తెలుసుకోవాలి

కాచిగూడ, జనవరి 9: తెలంగాణ సంస్కృ తి, సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ మ్యాడం వెంకట్‌రావు పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తెలంగాణ మున్నూరుకాపు మహాసభ మహిళా కమిటీ ఆధ్వర్యం లో కాచిగూడ మున్నూరుకాపు భవన్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో నగర వ్యాప్తంగా మహిళలు పాల్గొని తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ముగ్గులు వేసి ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను ట్రస్ట్ బోర్డు చైర్మన్ వెంకట్‌రావు, తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ అధ్యక్షురాలు సుజాత, నగేశ్ పాల్గొన్నారు.

గాంధీలో 'రోటి మేకర్' ప్రారంభం

బన్సీలాల్‌పేట్, జనవరి 9 : గాంధీ దవాఖానలోని ఆధునిక డైట్ కిచెన్‌లో రూ. నాలుగు లక్షల వ్యయంతో నూతన 'రోటి మేకర్' యంత్రాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు మంగళవారం ప్రారంభించారు. ఎక్కడా లేని విధంగా తొలిసారిగా తమ దవాఖానలో రొట్టెలను చేసే యంత్రాన్ని కొనుగోలు చేశామన్నారు. గంట వ్యవధిలో వెయ్యి రోటీలను తయారుచేసే సామర్థ్యం కలిగిన యంత్ర వినియోగం తక్కువ సమయంలో ఎక్కువ మందికి చపాతీలను అందించేందుకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం కిచెన్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ జయకృష్ణ, డైటీషియన్ డాక్టర్ రమేశ్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

రోటి మేకర్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు

ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జనవరి 9 : జనావాసాల నడుమ భారీ నిర్మాణం నిమిత్తం తీస్తున్న సెల్లార్ గుంతకు సంబంధించి ప్రహరీ నిర్మాణం పూర్తి కాగానే రహదారి డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. తదుపరి పనుల పరంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని గౌతమీనగర్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా సెల్లార్ గుంత తవ్వకంతో దెబ్బతిన్న రోడ్డు, డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. గౌతమీనగర్‌లో రహదారిని డ్రైనేజీని త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. కాలనీ అభివృద్ధికి తన పూర్తి తోడ్పాటును అందిస్తానని, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి పరమైన మౌలిక వసతులను మరింతగా పెంపొందిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

– హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను కాలనీ సంఘం ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆవిష్కరించారు.

నృత్య ప్రదర్శనలు ..

మాదాపూర్, జనవరి 9: సంక్రాంతి పండగను పురస్కరించుకొని మాదాపూర్‌లోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తులు నగరవాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి. భరత నాట్య ప్రదర్శనలో భాగంగా పుష్పాంజలి, గణేశా స్తుతి, అలరిపు, జతిస్వరం, కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీ విజ్ఞరాజం భజే, పుష్పాంజలి, నమశ్శివాయతే, జాలరులు కురియగా, శివాష్టకం, మరకత మణి మాయ వంటి సంకీర్తనలను కళాకారులు ప్రదర్శనలు చేశారు.

ప్రమాదాల నివారణలో విద్యార్థులే కీలకం

కాచిగూడ, జనవరి 9: వాహనాలు నడిపే విద్యార్థులు ట్రాఫిక్ పోలీసులు సూచించిన రూల్స్ పాటిస్తే ప్రమాదాలు జరుగవని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు విజ్ఞప్తి చేశారు. బేగంపేట ట్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో బర్కత్‌పుర లోని శ్యామలాదేవి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా శంకర్‌రాజు హాజరై మాట్లాడుతూ.. ప్రమాదాలను నివారించడంలో యువత ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హేమమాలిని, రమ్య తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాలు ..

కాచిగూడ, జనవరి 9: ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హైదరాబాద్ రీజినల్ మేనేజర్ బి.వరప్రసాద్ అన్నారు. బర్కత్‌పుర డిపోలో మంగళవారం ఉద్యోగ, కార్మికులకు వన భోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.ఎం వరప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిప్యూటీ ఆర్ఎం జగన్, బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం.వేణుగోపాల్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే 'బస్తీబాట'

సికింద్రాబాద్, జనవరి 9 : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే బస్తీ బాట కార్యక్రమం ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్‌మండి డివిజన్‌లో పలు బస్తీల్లో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో ఉన్న సమస్యలను స్థానిక ప్రజలు కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి, మేకల సారంగపాణి,రవి ప్రసాద్ గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, గణేష్ ముదిరాజ్ పలువురు కాలనీ అధ్యక్షులు సీనియర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పరిధిలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

సమస్యలు పరిష్కరించాలి

బస్తీబాట కార్యక్రమంలో భాగంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను ఫోన్‌లో ఆదేశించారు. అనంతరం సికింద్రాబాద్ బీజేపీ నాయకుల బృందం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి పంపించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు.

PUBLIC NOTICE

Dated: 09-01-2024

The General Public are hereby informed that my client **KIRTI AGARWAL W/o ANAND KUMAR AGARWAL,** R/o. House No. 6-11-189, weaker Section Colony, Shivarampally Village, Rajendra Nagar Mandal, Ranga Reddy Dist, TS-500052, was in the custody of the original document relating to his property i.e., H.No. 6-11-189, in Survey No.**26**, extent admeasuring **80.00** Sq built up area 100.00 Square feels (ACC) or situated at **"SHIVA RAMPALLY VILLAGE**, **Rajendra Nagar** Mandal, Ranga Reddy Dist, T.S but the **Original Sale Deed,** Link Doct. **6047/2014** No. dt.06-09-2014, Registered at SRO Rajendranagar, which stands on the name my client **KIRTI AGARWAL** been lost/ misplaced by her while travelling by with original sale deed link document for a set of Xerox Copy at Shivarampally Xerox centre on 28-12-2023 recently and to that effect my client also made a complaint before police officials.

If any person or person(s) who came across the custody of the said Link **Original Sale Deed**, Doct No. **6047/2014** dt. 06-09-2014, Registered at SRO Rajendra nagar, be pleased to hand-over to the undersigned or to my client.

Sd/- K.SATYANARAYANA
Advocate
Budvel (v) Rajendra Nagar, Hyd.
Ph.No. 9440039317